# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 19 ఆగష్టు 2024


## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం దొరకని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి రాగలరు

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 19న సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అక్కడ పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని తెలిపారు.

## గంగమ్మ తల్లి కరుణించి కాపాడు తల్లి



**లక్కిరెడ్డిపల్లె, ఆగష్టు 18, ప్రభాతవార్త:**

మండలాలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మతల్లికి ఆదివారం భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు భకక్తులతో గంగమ్మ జాతర ఆవరణం అంత కిక్కిరిసింది ఆషాడ మాసంలో అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పిస్తారు వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు చెల్లు వంశీయ కుటుంబ సభ్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకిరించి దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి నాగేశ్వరమ్మ మార్కండేయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా ఆక్రమించు-నిర్మాణాలు చేపట్టు

-నాయకులు అండదండాలతో ప్రభుత్వ స్థలాలు కబ్జా

-నిర్మాణాలు చేపట్టి లక్షలు వసూలు చేస్తున్న వైనం - చూసి చూడనట్లు ఉన్న అధికారులు



**నందలూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:**

నందలూరు మండల పరిధిలో అక్రమ నిర్మాణాలకు అదుపు చేసే నాధుడే లేరు. కట్టడి చేయాల్సిన అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో ఆక్రమణదారులు యదేచ్చగా నిర్మాణాలు చేపట్టి వేలకు వేలు బాడుగలు వసూలు చేస్తున్నారు. వీరికి రాజకీయ నాయకుల అండదండాలు మెండుగా ఉండటంతో అధికారులు చూసి చూడనట్లు పోతున్నారని సామాన్య ప్రజలు అంటున్నారు. సొమ్ములు చెల్లిస్తే చాలు ఎక్కడైనా నిర్మాణాలు చేపట్టుకోవచ్చు అనే ధోరణిలో నందలూరు మండల పరిస్థితి ఏర్పడింది. అదే కోవలో నేటు బస్టాండ్ సమీపంలో ఆటోలకి స్టాండ్ గా గతంలో ఉన్న ప్రదేశంలో కొత్తగా నూతన భవనం ఏర్పడింది. ఈ భవనానికి లక్ష రూపాయలు అడ్వాన్సు నెలకు పదివేలు బాడుగగా నిర్మించిన వారు ఎదేచ్చగా బహిరంగ ప్రకటనలు చేయడం ఆశ్చర్యానికి లోను చేస్తున్నాయి. బస్టాండ్ నడిబొడ్డున ఈ నిర్మాణమునకు అనుమతులు ఎలా వచ్చాయని చూసినవారు ముక్కలో వేలేసుకుంటున్నారు. తమకు ఉన్న సొంత స్థలంలో ఇంటి నిర్మిణం కోసం పంచాయతీ కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు చేసిన అనుమతులు వచ్చేది అనుమానంగా ఉన్న సమయంలో అక్రమ నిర్మాణాలకు అధికారులు అండదండలు రాజకీయ నాయకులు చేయూత బలంగా ఉందని అంటూన్నరు. ఈ విధమైన నిర్మాణాలు మండలంలో కొత్త కాదని ఎవరైనా కాసులు కురిపిస్తే వెంటనే అనుమతులు రెక్కలు కట్టుకొని వస్తాయని అని స్థానికంగా ఉన్న ప్రజలు గుసగుసలాడుతున్నారు. సొంత ప్లాటు వేసినా వారు పంచాయతీ అనుమతులు కోసం వెళ్తే వారి పరిస్థితి అన్ని ఇన్ని కావు, అలాంటిది పంచాయతీ స్థలం అని తెలిసి కూడా ప్రధాన సెంటర్ అందరూ తిరిగే స్థలం లో ఒక రూమ్ నిర్మించి బాడుగకు ఇస్తాము అని చెప్పడం వెనుక వారు పంచాయతీ వారికి ఎంత మామూలు అందాయో మరి అని సామాన్యులు సైతం ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఇలాగే వదిలేస్తూ పోతే ప్రభుత్వ స్థలాలు మొత్తం అక్రమ దారుల చేతుల్లో కి వెళ్ళడం ఖాయం అంటున్నారు.

## డాక్టర్ మౌమిత ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన



**ప్రొద్దుటూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

కలకత్తాలోని ఆర్‌జికార్ ఆసుపత్రిలో డాక్టర్ మౌమితపై అత్యాచారం మరియు హత్యను నిరసిస్తూ ప్రొద్దుటూరు ప్రెస్‌క్లబ్ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో కొవ్వొత్తుల ప్రదర్శణ నిర్వహించారు. ఈ సంధర్భంగా సీనియర్ పాత్రికేయులు శ్రీధర్ మాట్లాడుతూ డాక్టర్ మౌమితపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మహిళల రక్షణకై ఎన్ని చట్టాలు తెచ్చిన వారిపై దాడులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం మహిళలపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. డాక్టర్ మౌమిత హత్య ఘటనపై సమగ్ర విచారణ చేసి నిందితులు అందరిని కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. భవిష్యత్తులో తిరిగి పునరావృతం కాకుండా చట్టాలను కఠిన తరం చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ప్రెస్‌క్లబ్ కమిటి సభ్యులు శ్రీకాంత్, నరసింహులు, మహమ్మద్ రఫి, భాస్కర్ రెడ్డి, బాబు, ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల స్వైరవిహారం

- వాహనాల వెంటపడి పరుగులు పెట్టిస్తున్న కుక్కలు



**గాలివీడు, ఆగస్టు 18(ప్రభాతవార్త):**

మండల కేంద్రం బస్టాండు నుండి గేటు వరకు వీధికుక్కలు ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రధాన రహదారిపై గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, ద్విచక్రవాహనదారులను వెంబడించి మరీ పరుగులు పెట్టిస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, పాదచారులు వీధికుక్కల స్వైరవిహారంతో బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపులు గుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్లే వారిపై దాడులు చేస్తుండటంతో కుక్కలు కనపడితే చాలు తీవ్ర భయాందోళనకు గురౌవుతున్నారు. ప్రతి రోజు ఎక్కడో ఒక చోట వీధికుక్కల బారిన పడి గాయపడిన సంఘటన జరుగుతూనే ఉంది. వీధికుక్కల బెడద తాళలేక ఇటీవల పలువురు గ్రామస్తులు, టీడీపీ నాయకులు స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శిని కలిసి వీధికుక్కల కట్టడికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. అధికారులు స్పందించి మండల కేంద్రంలో కుక్కలను పట్టేయాలని స్థానికులు కోరుతున్నారు.

**వీధికుక్కల దాడుల నుండి రక్షించండి - ఆనంద్‌కుమార్, గాలివీడు:**

వీధిక్కుల దాడులు శృతిమించి పోతున్నాయి. రోడ్డుపై వెళేల వారిని వెంటాడి గాయపరుస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వీధికుక్కలు పట్టి తరలించడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వీదికుక్కల కట్టడికి చర్యలు తీసుకోవాలి.

**చర్యలు తీసుకుంటాం - శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీఓ, గాలివీడు:**

వీధికుక్కల కట్టడికి తగిన చర్యలు తీసుకుంటాము. వెంటనే పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి వీధికుక్కల తరలింపుకు తగిన ఏర్పాట్లు చేస్తాం.

## నగరవణం... ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదకరం











**రాజంపేట అర్బన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

పట్టణ ప్రాంతాల ప్రజలకు చాలా చోట్ల పచ్చదనం కనిపించదు. యాంత్రిక జీవనంతో పట్టణ వాసులు విసుగు చెంది ఉంటారు. ఎక్కడో కానీ ఆహ్లాదకరమైన పార్కులు ఉండవు. సేద తీరేందుకు రిక్రియేషన్‌కు అవకాశం ఉండదు. అంతకంటే ముఖ్యంగా నగరాల్లో పార్కుల ఏర్పాటుకే ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉండవు. అన్నింటికంటే ముఖ్యంగా స్వచ్ఛమైన గాలి దొరకదంటే అతిశయోక్తి కాదు. అందుకే కేంద్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు ఆక్సీజన్ ఎంత కావాలంటే అంత ఉన్నంతసేపు పీల్చుకునేలా చేయడం అతి ముఖ్యంగా ప్రకృతి ప్రేమికులకు అందమైన అటవి ఆహ్లాదాన్ని పంచేం దుకు నిర్దేశించిన పథకమే నగరవన యోజన. రాజంపేట పట్టణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నగరణాన్ని ఏర్పాటుచేసేందుకు అనుమతి ఇచ్చింది. జిల్లా అటవిశాఖ అధికారి రాజంపేట ఎఫ్ఓ వివేక్ రాజంపేటకు సమీపంలో నగరవణం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదముద్ర వేశాయి. ఫలితంగా రూ.2కోట్ల వ్యయంతో రాజంపేట నుంచి రాయచోటికి వెళ్లే రహదారిలో ఎస్సార్‌పాళెం వద్ద నగరవణం ఏర్పాటుకు అవకాశం ఏర్పడింది. రూ.2కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న నాటి అటవిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నగరవణాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి పనులు ఊపందుకున్నాయి. మొదటి విడత 1.40కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో నగరవణం చూస్తూనే ఆకట్టుకు నేలా ముఖద్వారాన్ని అత్యంత అందంగా పులులు స్వాగతం పలి కేలా, జింకలు అడవిలో ఎగిరేలాగ ఏర్పాటుచేశారు. ముఖ ద్వారా ముందే లోటస్ పాండ్ ఏర్పాటుచేశారు. ఈ లోటస్ పాండ్‌లోనే పులి విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజంపేట రేంజర్ నారాయణ "వార్త"కు తెలిపారు. నగర వణానికి వచ్చే పర్యాటకుల కోసం 2 భారీ హట్లను ఏర్పాటుచేశారు. కింద టైల్స్‌తోనూ ఫస్ట్ ఫ్లోర్‌లో చక్కతోనూ చూడముచ్చటగా ఏర్పాటుచేశారు. అదేవిధంగా పిల్లలు, మహిళలు ఆడుకునేందుకు పెద్దఎత్తున బల్లలు, ఉయ్యాలలు లాంటి క్రీడా పరికరాలను ఏర్పాటుచేశారు. ఉయ్యా లలు ఎక్కువగా ఏర్పాటుచేశారు. 125ఎకరాల విస్తీర్ణంలో నగరవణాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే 1.30కోట్లు ఖర్చు చేశారు. నగర వణం చుట్టూ రహదారి ఏర్పాటుచేస్తున్నారు. నగర వణంలోకి ప్రవేశి స్తేనే ఆహ్లాదపడేలా పర్యాటకులకు కనువిందు చేసేల వివిధ పూల మొక్కలతో నర్సరీ కూఏడ ఏర్పాటుచేశారు. నగర వణానికి వచ్చే ప్రజల కోసం నీటి సౌకర్యాన్ని కూడ ఏర్పాటుచేశారు. కొండ ఎక్కేం దుకు స్టెప్స్ కూడ అనువైన చోట ఏర్పాటుచేశారు. తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తగా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కూడ ఏర్పా టుచేశారు. వారాంతంలోనూ, సెలవుల్లోనూ వందల మంది పర్యాట కులు వస్తున్నారని అక్కడ విధులు నిర్వహిస్తున్న అటవి ఉద్యోగులు చెబుతున్నారు. నామ మాత్రం రుసుముతో నగరవణానికి ప్రవేశం కల్పిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే పర్యాటకులను అనుమతిస్తారు. చుట్టూ కొండలు నగర వణం పక్కనే ప్రధాన రహదారి కావడంతో నగరవణానికి వచ్చేందుకు పర్యాటకులలకు అనువుగా మారింది. నగరవణాన్ని మరింతగా తీర్చిదిద్దితే అభివృద్ధి చెందడంతోపాటు పర్యాటక కేంద్రంగా కూడ మారే అవకాశం ఉంది.

## అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి

వార్త 4లో...

-అదనపు కట్నం కోసం అత్తమామల వేధింపులు : -మానసికంగా వేధిస్తున్న ఆడపడుచు

## సబ్సిడీ పైపుల కోసం రైతుల ఎదురుచూపు

- స్పందించని వ్యవసాయ శాఖాధికారులు

**కలికిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందజేసే పైపుల కోసం గత ఆరు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నా వ్యవసాయ శాఖాధికారుల నిర్లక్ష్యంతో రైతులకు అందిన పాపాన పోలేదు. కలికిరి మండలంలో 2018-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం హయాంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కలికిరి మండలంలో సుమారు 22 మంది రైతులు సబ్సిడీ పైపుల కోసం ఒక్కొక్క రైతు రూ.6665 డీడీ రూపంలో చెల్లించి అప్పటి వ్యవసాయ శాఖాధికారులకు అందజేశారు. కానీ నాటి నుంచి నేటి వరకు రైతులకు సబ్సిడీ పైపులు అందలేదు, కనీసం పైపుల కోసం డీడీ చెల్లించిన నగదు కూడా అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన తెదేపా ప్రభుత్వం స్పందించి గతంలో తెదేపా హయాంలో రైతులు సబ్సిడీ పైపుల కోసం చెల్లించిన నగదును కానీ, సబ్సిడీతో పైపులు కానీ అందించి ఆదుకోవాల్సి ఉంది.

# సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకే రక్షాబంధన్

- శ్రావణ పౌర్ణమి నాడు నిర్వహించుకునే రాఖీ పండగ



**రాయచోటి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకే రక్షాబంధన్. ఈ పర్వదినాన్ని శ్రావణ పౌర్ణమి నాడు నిర్వహించుకుంటారు. అసలు ఈ రాఖీ పండగ విశిష్టత తెలుసుకుందామా.. రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవబడే ఈ పండగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా, వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండగ సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండగ. మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండగ. ఈ పండగను కొన్ని ప్రాంతాల్లో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండగ. అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి. దేశవ్యాప్తంగా చాలా ఘనంగా రాఖీ పౌర్ణవమిఒ జరుపుకుంటారు. సోదరి తన సోదరునికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లికి రక్షగా ఉంటానని రక్షా బంధనం ద్వారా తెలియజేస్తారు. ఇంతటి విశిష్టమైన రాఖీ పండగను జరుపుకోవడం వెనక పెద్ద చరిత్రే ఉంది. ఈ పండగను జరుపుకునే ఆచారం వెనక ఆసక్తికరమైన అంశాలున్నాయి. పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య చాలా కాలం పాటు యుద్ధం సాగింది. దాదాపు పుష్కర కాలం పాటు సాగిన యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు అమరావతిలో తలదాచుకున్నాడట. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి రాక్షసులను ఓడించడానికి తరుణోపాయం ఆలోచిస్తుంది. భర్త దేవేంద్రుడికి యుద్ధం చేయాలనే ఉత్సాహాన్ని కల్పించాలని సంకల్పిస్తుంది. అయితే సరిగ్గా ఆ రోజజే శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతి పరమేశ్వరులను లక్ష్మీ నారాయణులను పూజించి ఇంద్రాణి రక్షను దేవేంద్రుడు చేతకి కడుతుంది. ఇక దేవతలందరూ కూడా ఆ రక్షలను ఇంద్రుడి చేతికి కట్టి యుద్దానికి పంపిస్తారు. అలా వెళ్లిన ఇంద్రుడు యుద్ధంలో గెలిచి తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సంపాదిస్తాడు. ఆ విధంగా ప్రారంభమైంది. రక్షాబంధనం అప్పటి నుంచి ఇప్పటి వరకు రాఖీ పండగ ప్రతి ఒక్కరూ జరుపుకునే పండగగా మారింది. ద్రౌపదీ శ్రీకృష్ణుల కథ, లక్ష్మీదేవి బలిచక్రవర్తి కథ దేవదానవుల యుద్ధంతో మొదలైన రాఖీ పండగ నాటి నుంచి ఆచారంగా కొనసాగుతోంది. ఈ కథ మాత్రమే కాదు రక్షాబంధనం గురించి ఇంకా బోలడన్ని పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ రాఖీ పండగను తమ అనుబందాలకు ప్రతీకగా జరుపుకుంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణ మాసంలో జరుపుకునే ఈ పండగను మన దేశ వ్యాప్తంగా సోదరులు సోదరీమణులు తమ మధ్య ఉన్న ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకుంటారు. మానవ సంబంధాల మెరుగుదలకు, సమాజంలో ప్రస్తుతం అవసరంగా మారి న మానవ విలువలకు రాఖీ పండగ అద్దం పడుతుంది. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు, సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షాబంధనాన్ని కట్టి వారు ఒకరికి ఒకరు అండగా ఉన్నామని చెప్పవచ్చు.

## పిడుగు పాటుకు ఆవు మృతి

**గాలివీడు, ఆగస్టు 18(ప్రభాతవార్త):**



ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన వర్షంలో పడిన పిడుగుపాటుకు ఆవు మృతి చెందింది. బాధితుని కథనం మేరకు.. చీమలచెరువుపల్లి పంచాయతీ గుర్రం వాండ్లపల్లికు చెందిన గుర్రం నారాయణరెడ్డి ఆవు ఇంటికి సమీపంలోని చెట్టు కింద కట్టేశామని ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా వాన గాలితో పాటు ఉరుములు, మెరుపులు సంభవించాయని తెలిపారు. ఒక్కసారిగా ఉరిమినపుడు పిడుగు ఆవుపై పడిందని దీనితో ఆవు అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. ఐదు నెలల సూటి ఆవు అని ఆవు విలువ రూ.70 వేలు చేస్తుందని తెలిపారు.

# కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలి

**వేంపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త ః**

రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 85 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60రోజుల్లోపు కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఏపీలో ఏర్పాటు చేయాలని, పదేళ్లు దాటినా ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో ఉండడం శోచనీయం అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా బోర్డు కార్యాలయాన్ని హైదరాబాదు నుండి కర్నూలుకు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# ఉచిత ఇసుకలో దళారీల వ్యవస్థను నిర్మూలించాలి

**వేంపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక విధానంలో దళారీల వ్యవస్థను నిర్మూలించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధం జిఆల్ల అధ్యక్షులు బల్లారపు రామాంజనేయులు తెలిపారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది అసంఘటిత రంగంలోని కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు పాలక ప్రభుత్వాలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం వేంపల్లెలో భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు సెప్టెంబరు 1, 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతున్న గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ, జగన్ ప్రభుత్వ పాలనలో నిర్మాణ రంగం సర్వనాశనం అయిందన్నారు. ఇసుక సమస్య, సంక్షేమ పథకాల నిలుపుదల, కార్మికుల సొమ్ము తరలింపు వంటి చేయకూడని పనులు చేసి కార్మికుల కుటుంబాలను రోడ్డు పాలు చేశారని ఆయన విమర్శించారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయడం ద్వారా భవన నిర్మాణ కార్మికులకు మెరుగైన సర్వీసును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా బాలాజి, కోశాధికారి నాగేశ్వరరావు, సిద్ధయ్య, సుబ్బారావు, శ్రీను, వేముల వెంకటేష్, బాలయ్య, డి.శ్రీనివాసులు, నారాయణ, టోపీ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన నృత్య ప్రదర్శనలు

**పులివెందుల రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త ః**



పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ లేక్ ఫ్రంట్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పట్టణంలోని విజయవాడ ఎక్స్‌లెంట్ ఇన్‌స్టిట్యూట్ నాగార్జున ఇంగ్లీష్ మీడియం చిన్నారులచే డ్యాన్స్ మాస్టర్ చిట్టి, చందన ఆధ్వర్యంలో చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుధాకర్, స్కూల్ కరస్పాండెంట్ గీత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్



మిలిటరీలో చేరాలనుకోవడమే ఓ సాహసమనుకుంటే.. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్‌లో విధులు నిర్వర్తించాలనుకోవడం ప్రాణాలను ఫణంగా పెట్టడమే! ఏ కాలమైనా–50 డిగ్రీల ఉష్ణోగ్రత, మంచు దుప్పటి కప్పుకొన్న కొండలు, ప్రమాదకరంగా విరిగిపడే కొండ చరియలు, శత్రుమూకలు ఎప్పుడు.. ఎటు నుంచి దాడి చేస్తాయో తెలియని పరిస్థితులు.. చేస్తే ఇలాంటి చోటే ఉద్యోగం చేయాలనుకుంది కెప్టెన్ సుప్రీత సిటీ. దేశ సేవకే తన జీవితాన్ని అంకితమివ్వాలని మూడేళ్ల క్రితం ఇండియన్ ఆర్మీలో చేరిన ఆమె. ఇటీవలే తన కలను నెరవేర్చుకుంది. ఆర్మీ ఎయిరడ్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న చరిత్ర సృష్టించింది. సుప్రీతది మైసూరు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. అక్కడి జెఎస్ఎస్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించింది. చిన్నతనం నుంచి ఆమెకు దేశభక్తి ఎక్కువ. దీనికి తోడు ఆమె కుటుంబంలో చాలామంది ప్రభుత్వోద్యోగాల్లో స్థిరపడిన వారే! ఇదే తనను దేశసేవ వైపు వచ్చేలా ప్రేరేపించిందంటోందామె.

**ఎన్‌సిసిలో చేరి...** నాది ప్రభుత్వోద్యోగ నేపథ్యం ఉన్న కుటుంబం. నాన్న తిరుమలేశ్. సబ్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ నిర్మల గృహిణి. మా తాతముత్తాతలూ ప్రజా సేవ చేసిన వారే. ఇలా వీళ్లను చూస్తూ పెరిగిన నేనూ.. పబ్లిక్ సర్వీస్‌లోకి రావాలనుకున్నా. పైగా నాకు చిన్నతనం నుంచి దేశ సేవ చేయడమంటే ఇష్టం. ఈ మక్కువతోనే స్కూల్లో ఉన్నప్పుడే ఎన్‌సిసిలో చేరాను. ఎన్‌సిసి ఎయిర్ వింగ్–సి' సర్టిఫికెట్ కూడా పొందాను. ఎన్‌సిసి క్యాడెట్‌గా పలుమార్లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్ణాటక–గోవా' దళానికి నాయకత్వం వహించా. 2016లో ఆలిండియా వాయు సైనిక్ క్యాంపునకూ ప్రాతినిథ్యం వహించా..' అంటోన్న సుప్రీతకు ఆటలన్నా భలే ఇష్టమట! ఈ క్రమంలోనే స్కూల్లో ఉన్నప్పుడే పలు క్రీడల్లో పాల్గొని సతా చాటిందామె.



**కఠోర శిక్షణతో రాటుదేలి..!** దేశ సేవ చేయాలన్న మక్కువతో 2021లో ఇండియన్ ఆర్మీలో చేరిన సుప్రీత.. లెఫ్టినెంట్‌గా తొలి బాధ్యతలందుకుంది. అయితే అంతకంటే ముందు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠోర శిక్షణ తీసుకుందామె. రక్షణ రంగంలోకి వచ్చాకా ఆమె దృష్టంతా సియాచిన్ యుద్ధక్షేత్రం పైనే ఉండేది. అందుకే ఎప్పటికైనా ఇక్కడ విధులు నిర్వర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్న సుప్రీత.. ఇక్కడి ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకునేలా తన శిక్షణను కొనసాగించింది. ఇలా ఆమె ధైర్యసాహసాలు, సంకల్పానికి తగినట్లే అనంత్‌నాగ్, జబల్‌పూర్, లేహ్.. వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో శిక్షణ నిమిత్తం ఆమెను పంపించారు. ఆర్మీ అధికారులు, ఓ వైపు వాళ్ల అంచనాల్ని నిజం చేస్తూనే.. మరోవైపు విధుల్లో తెగువను ప్రదర్శించేదామె. ఇదే ఆమెను సియాచిన్ యుద్ధక్షేత్రంలో ఆఫీసర్ నియమించేలా చేసింది. తద్వారా 'ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది సుప్రీత. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రంగా పిలిచే ఈ ప్రదేశంలో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులుంటాయి. వీటికి తోడు శత్రు దాడులూ ఎక్కువే! ఇలాంటి ప్రదేశంలో పనిచేసినప్పుడే మన సత్తా ఏంటో తెలుస్తుందంటోందీ డేరింగ్ ఆఫీసర్. ఇక గతంలో ఆర్మీలోని 'ఫైర్ అండ్ ఫ్యూరీ' దళానికి చెందిన కెప్టెన్ శివ చౌహాన్.. ఆ దళం నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం అందుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా నిలిచింది.



**తొలి జంటగా ఘనత...** సుప్రీత భర్త జెర్రీ బ్లెయిజ్ ఇండియన్ ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు. అయితే ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కర్తవ్య పథ్‌లో నిర్వహించిన కవాతులో వేర్వేరు బృందాల్లో సభ్యులుగా ఈ భార్యాభర్తలిద్దరూ పాల్గొన్నారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి ఆర్మీ కపుల్‌గా నిలిచారు. గతేడాది జూన్‌లో వివహం చేసుకున్న వీరిద్దరూ గతంలో ఎన్‌సిసికానయడెటుగానూ కర్తవ్య పథ్ కవాతులో పాల్గొన్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తోన్న మేము రిపబ్లిక్ పరేడ్‌లో భాగంగా కలిసి సాధన చేశాం.. మేమిద్దరం జీవితంలోనే కాదు.. దేశ సేవలోనూ భాగస్వాములవడం సంతోషంగా ఉంది.. అంటున్నారీ ఆర్మీ కపు.. అప్పట్లో ఈ జంట ఫొటోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.

# ఇండోర్ మొక్కలకు వర్షం నీరు

**ఇంట్లో డైనింగ్ టేబుల్ లేదా కిటికీలో ఉండే ఇండోర్ మొక్కలకు ఈ సీజన్‌లో వర్షపు నీటిని అందేలా చేయొచ్చు. అలాగని భారీ వర్షంలో కాకుండా చిన్న చిన్నకులు పడే చోట వీటిని ఉంచితే అవి చక్కగా పెరుగుతాయి.**

వర్షపునీరు మొక్కలకు పలు ప్రయోజనాలనిస్తుంది. సాధారణంగా పంపు నీటిలో లవణాలు, ఖనిజాలుంటాయి. ఈ నీటిని మొక్కలకు పోయడంవల్ల ఇవన్నీ తొట్టెలలోని మట్టిలో కరిగి ఉంటాయి. ప్రత్యేకంగా కాల్షియం,



మెగ్నీసియం ఎక్కువగా చేరిపోతయాఇ. దాంతో మట్టిపై కాల్షియం కార్బొనేట్ పొర ఏర్పడుతుంది. ఫలితంగా మట్టి ఎండిపోయినట్లు అయ్యి నీటిని పీల్చుకోదు. మొక్కకు ఆక్సిజన్ అందనివ్వదు. అయితే వర్షపునీరు సహజంగా మృదువైంది. ఇది తొట్టెలో పేరుకున్న ఖనిజాలను బయటకు పంపడంలో సహచపడి, మొక్క ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఆకులపై ఉండే రంధ్రాలను వర్షపునీరు తెరిచేలా చేస్తుంది. దీంతో కిరణజన్య సంయోగక్రియ కోసం కార్బన్ డయాక్సైడ్, పోషకాలను తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది. దీంతో మొక్క ఎదుగుదల బాగుంటుంది.

**.. ఏం చేయాలి....** సాధారణంగా ఇండోర్ మొక్కల తొట్టెల్లోని మట్టి చెమ్మగా ఉంటుంది. వీటిని గాలి ఎక్కువగా వీచకుండా చిన్నగా పడుతున్న వర్షంలో ఉంచితే దెబ్బ తినవు. వర్షపునీరులో ఎక్కువ ఆక్సిజన్ ఉంటుంది. దీంతో తొట్టెలో నీరు నిండపోయినా మొక్కకు అంతగా ప్రమాదం ఉండదు. అలాగని ఎక్కువ వర్షంలో లేదా ఎక్కువ సేపు మాత్రం ఇండోర్ మొక్కలను ఉంచకూడదు. అలాగేరాత్రి సమయాల్లో బయట వదిలేయకుండా ఇంట్లోకి తేవడం మంచిది. పగటిపూట వర్షం వెలిసిన తర్వాత కూడా మొక్కను బయట ఉంచకూడదు. వర్షం తర్వాత వచ్చే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల మొక్క దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ వర్షాకాలంలో తగినంత వర్షపాతాన్ని గుర్తించి మీ ఇండోర్ మొక్కలనూ మరింత ఆరోగ్యంగా ఎదిగేలా చేయండి. □

# నువ్వుల లడ్డు విరగకుండా !

**ఈ లడ్డూలు చలిలో** ఆరోగ్యాన్నీ, రుచినీ ఇస్తాయి. వీటిల్లో క్యాల్షియం, ఐరన్, పొటాషి యం, పీచు ఉంటాయి. కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచా యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు , తర్వాత పల్లీలు దోరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరి పొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించుకోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్లు పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకలాడుతూ రుచిగా ఉంటాయి. □



# ఎలాంటి పుస్తకం కొంటున్నారు?



**కొంతమంది తల్లిదండ్రులు పిల్లలకు కానుకగా పుస్తకాలు ఇస్తారు. వారిలో ఒకరు బాబు పుస్తకంపై ఆసక్తి చూపించడు. మరొకరు అమ్మాయి పుస్తకంపై నిరాసక్తతగా చూపుతుంది. ఎందుకంటే అవి వాళ్లకి పెద్దగా నచ్చవు. అందుకే పిల్లల పుస్తకాల ఎంపికలో ఈ విషయాలు గుర్తు పెట్టుకోవాలి.**

ముందుగా వయసు, పట్టి స్థాయిని పరిగణనలోకి తీసుకోవాలి. ఊహాశక్తిని పెంచేలా, వాళ్ల మనసును దోచేలా పుస్తకం ఉండాలి. ముఖ్యంగా వారి అభిరుచి కనిపెట్టాలి. పసిపిల్లలు పదాలు లేకుండా కేవలం బొమ్మలతో ఆకర్షణీయంగా ఉండే పుస్తకాలపైనే ఆసక్తి చూపిస్తారు. ఇక, అయిదారేళ్ల పిల్లలైతే సాధారణంగా వారికి తెలిసిన, రోజూ వాడే పదాలుంటే ఇష్టపడతారు. వారికి తెలిసిన బొమ్మలతో కథ చెప్పినట్లుంటే వాటిపై మక్కువ చూపిస్తారు. 8–9 ఏళ్ల వయసువారికి చిన్న కథల సంపుటి లేదా వాస్తవిక ప్రపంచాన్ని చూపించే కథ ఉండాలి. ఫాంటసీ, సాహసం, స్నేహంవంటి టాపిక్స్‌ను వీళ్లు ఇష్టపడతారు. పదేళ్లు దాటినవారు మెదడుకు పదను పెట్టేవాటిపై ఆసక్తి చూపిస్తారు. దీన్ని పిక్చర్ వాక్ అంటారు. బొమ్మలని చూసి గీసేవీ, వాటిని చూసి కథ చెప్పేలాంటివి వాళ్లకి ఆసక్తిని కలిగిస్తాయి.

**ఏం చేయాలంటే...** ఇంట్లో పిల్లల అభిరుచులతోపాటు మిగతా పిల్లలు వేటిని ఎంచుకుంటున్నారో కూడా తెలుసుకోవాలి. దీని కోసం సమీక్షలు చదవడం, స్నేహితులు, టీచర్స్‌తో మాట్లాడటం మంచిది. అలాగే లైబ్రేరియన్ల వద్ద కూడా ఏ తరగతి పిల్లలు ఎటువంటి పుస్తకాలను ఆసక్తిగా చదువుతున్నారో అడగొచ్చు. వారి వద్ద సలహాలూ పొందొచ్చు. ప్రస్తుతం పిల్లలు అనుసరిస్తున్న సోషల్‌మీడియా ప్రపంచంలోనూ వారికిష్టమైన అంశాలను గ్రహించొచ్చు. పుస్తకలు ర్యాకులు ఆన్‌లైన్ స్టోర్స్‌లోనూ ఎక్కువగా సేల్ అయ్యేవాటి గురించి తెలుసుకోవచ్చు.

# అలసట లేకుండా పని చేయాలంటే !



**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరికుండదు.. ఒత్తిడి, అలసట.. ఈ విధంగా అలసట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?**

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందించేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.




**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తద్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.



**సోయాబీన్స్..**
సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

- ✦. అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.
- ✦ చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.
- ✦ ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి.



# అందాన్ని పెంచే బాదం నూనె ..



**బాదం పప్పులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే బాదం నూనెలో కూడా అందానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్'ఇ' మెనోశ్చాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలలు, మాంసకృత్తులు, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు అందాన్ని ఇనుమడింపజేస్తాయి. మరి బాదం నూనె వల్ల కలిగే సౌందర్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..**



- ❖ జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం, ఆలివ్ నూనెల్ని సమపాళ్లలో తీసుకొని కలిపి.. ఈ మిశ్రమంతో కుదుళ్లను మర్దనచేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండుసార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.
- ❖ స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మర్దన చేసుకోవాలి. ఇందులోని పోషకాలు చర్మానికీ తేమనందిస్తాయి.
- ❖ కళ్ల కింద నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెనుకళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మార్పుక కనిపిస్తుంది.
- ❖. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.
- ❖ దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది
- ❖ బాదం నూనె సహజసిద్ధమైన సన్‌స్క్రీన్‌లా పనిచేస్తుంది. ఎండ వల్ల కమిలిన చర్మాన్ని సహజ రంగులోకి తీసుకొస్తుంది.
- ❖ పొడిబారి గరుకుగా మారిన చర్మానికి, పగిలిన మడమలకు ఈ నూనెను పట్టించి బాగా మర్దన చేస్తే మార్పు కనిపిస్తుంది. □

# తులసిదళం విశిష్టత!



మహిళలు భక్తి శ్రద్ధలతో తులసి మాతను పూజిస్తారు. ఈ తులసి శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైనది. అందుకే శ్రీ మహావిష్ణువును పూజించడానికి తులసిదళం ఉపయోగిస్తారు. దేవతారాధనలో తులసి ఎంతో విశిష్టమైన స్థానం వున్నది. తులసి మొక్కలు పెరటిలో పెంచుతారు. అక్కడ పవిత్రంగా ఉంచాలి. అపరిశుభ్రత ఉండరాదు. తులసి ఆకులను మాత్రమే తుంచాలి. కొమ్మలను విరువకూడదు. పవిత్రమైన మొక్క తులసి మొక్కగా భావించాలి. సమస్త తీర్థాలు, పవిత్ర నదులు, దేవతలు అందరూ తులసి దళాల్లోనే నివసిస్తారు. అనిపురాణాలు చెబుతున్నాయి. గోదాదేవి కళ్యాణం తులసి అలంకరణతోనే జరగడం విశేషం. గంగానదిలో స్నానం చేస్తే ఎంత ఫలితం కలుగుతుందో అంతట ఫల తులసిని పూజిస్తే కలుగుతుంది. పెళ్లికాని యువతులు తులసికోటని ప్రతి నిత్యం పూజిస్తే చక్కటి ఫలితం లభిస్తుంది. తులసి పరిమళం పవిత్రంగా ఉంటుంది. భక్తి శ్రద్ధలతో తులసిని పూజిస్తే చేసిన పాపాలన్నీ పోతాయి ఓమ్‌నమో నారాయణాయ అని తలచి తులసి ఆకు తుంచాలి. తులసి కోట వద్ద సంధ్యా దీపం వెలిగిస్తే శివకేశవులు కొలువుంటారు. శ్రీ కృష్ణుడు, శ్రీ మహావిష్ణువు ఆరాధనలో తులసి దళం వాడకం విశిష్టమైనది. తులసి దళం ప్రాముఖ్యత గురించి విష్ణుపురాణంలో వివరించడం జరిగింది. అనవసరంగా ఎప్పుడు పడితే అప్పుడు తులసి దళాలు తుంచరాదు. పవిత్రమైన తులసి దళాలు తిరుమల శ్రీవారి అలంకారములలో తులసి దళం ఉపయోగిస్తాం. ఇంటి వాకిట తులసి కోట కళకళలాడుతూ ఉండాలి. ప్రతి నిత్యం అలికి ముగ్గు వేసి పరిశుభ్రత పాటించాలి. ఆయుర్వేదంలో తులసి ప్రాముఖ్యత అద్భుతంగా వివరించారు. రోజూ రెండు తలసి ఆకులనుతింటే మంచిది ఆరోగ్యకరం.

# ఆరోగ్యమాతలో మువ్వన్నెల జెండా రెపరెపలు

– డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండీ ప్రసాదరావు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



మన స్వేచ్ఛ కోసం ఆనాడు ఎందరో త్యాగధనులు పోరాట యోధులు అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలను సైతం ధారపోసి సాధించిన విజయమే నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవం అని ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండీ ప్రసాదరావు అన్నారు. విశ్వాసులతో కలిసి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సహాయ డైరెక్టర్‌పిల్లి మహేష్, ఆరోగ్యమాత అమ్మగార్లు, చర్చి కమిటీ పెద్దలు, యువత, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కలంగా వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:



కడప నగరం బిల్టప్ సమీపంలోని కృపా కాలనీలో ఆదివారం న్యూ నేటీవ్ కృపా చరర్చిలో ఉదయం నుంచి సాయంత్రం 4 వరకు పాస్టర్ మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో అనేక మంది భక్తులతో కలిసి వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రవితేజ, నరసయ్య, అగస్టీన్, శాంతిరాజు, రోజా, రామాంజినమ్మ, ఎల్లమ్మ, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకిపురం సీఐ ప్రసాద్‌బాబు

పీలేరు,ఆగస్టు 18 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వాల్మీకిపురం సీఐగా ప్రసాద్‌బాబు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల అనంతరం బదిలీల్లో భాగంగా రాయదుర్గం నుంచి వాల్మీకిపురం సీఐగా వచ్చారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. హెల్మెట్ సీటుబెల్టు తప్పనిసరిగా ఉపయోగించి వాహనాలు నడపాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా తమ వద్ద ఉంచుకోవాలని స్పష్టం చేశారు.

# ఎన్ఎంయూ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

సీసీఎస్ ఎంసీ మెంబరు వినోద్‌బాబు



పీలేరు, ఆగస్టు 18 ప్రభాతవార్తః

స్థానిక డిపో ఆవరణంలో ఆదివారం ఎన్ఎంయూ సర్వసభ్య సమావేశం డిపో అధ్యక్షులు సీవీ.రమణ ఆధ్యక్షత వహించారు. ఈసమావేశంలో రాష్ట్ర కమిటీ మెంబరు , సీసీఎస్ఎంసీ మెంబరు వినోద్‌బాబు, రీజినల్ కార్యదర్శి పీఎస్ఎం రాజు విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పీవి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, రీజినల్ కమిటీ ఉద్యోగస్తులకు చేస్తున్న సేవలకు ఆకర్షితులై వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్, సీసీఎస్ఎంసీ వినోద్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు స్వచ్ఛందంగా తమ యూనియన్ సభ్యులతో కలిసి ఎన్ఎంయూపి సభ్యత్వం తీసుకున్నారు.సుమారు 10 మంది ఎన్ఎంయూ సభ్యత్వం తీసుకున్నారు. నూతనంగా విచ్చేసిన సభ్యులను రాష్ట్ర కమిటీ మెంబరు వినోద్‌బాబు ఆత్మీయంగా దుశ్శాలువ వేసి స్వాగతం పలికారు. రాష్ట్ర వ్యాపిత సమస్యలపై ఇచ్చిన మెమోరాండంపై చర్చించి పోరాటంకు సిద్దంగా ఉండాలని నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో డిపో నాయకులు హరినాథ్, రీజినల్ నాయకులు ప్రమీళ, సుధాకర, రెడ్డెప్ప, రమణ, ఆర్.హెచ్‌నాయుడు ,తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండదండలతో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

అధికార పార్టీ అండదండలతో మైనింగ్ మాఫియా చెలరేగిపోయి ఇసుక, మట్టి కొల్లగొడుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు మారినా మైనింగ్ మాఫియా మారలేదని, ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరుతున్నారని వివరించారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న ఇసుక విధానం కారణంగా జిల్లాలో ప్రజలకే ఇసుక అందుబాటులో లేకుండా పోయిందన్నారు. ఒక్కో టిప్పురు రూ.10నుంచి 15వేలు అమ్ముకొంటూ రోజుకు 50నుంచి 100టిప్పర్లు ఇసుకను తరలించేస్తున్నారని తెలిపారు. నిమ్మనపల్లె మండలం అగ్రహారం భారీగా ఇసుకను మదనపల్లెకు అక్రంగా తరిస్తున్నారన్నారు. బికెపల్లి, కోళ్ళబైలు పొన్నూటిపాలెం, కొండామర్రిపల్లె, బసినికొండ తదితర రెవెన్యూ గ్రామాల్లో అక్రమంగా మట్టిని తవ్వుకొని లక్షలాదిరుపాయలు అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మైనింగ్ మాఫియాకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# షాదీలు జరగని షాదీకానా



నిమ్మనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :

ముస్లింల కోసం నిర్మించిన షాదీమహాల్ నిరుపయోగంగా మారింది. చుట్టూ ముళ్ళపొదలు పెరిగాయి. రాత్రిపూట అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయిన స్థానికులు వాపోతున్నారు. షాదీమహాల్‌కు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు అధికారులను కోరిన పట్టించుకోకపోవడంతో మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లెలోని తవళం రోడ్డులో ముస్లింలకు సౌకర్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో షాదీమహాల్ నిర్మాణం చేపట్టారు. దాతలు షఫీవుల్లాఖాన్, జాఫర్‌అలీఖాన్, మహబూబ్‌బాషాఖాన్, అన్వర్‌ఖాన్ స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ మల్లప్ప భవనాన్ని పూర్తి చేశారు. పూర్తి అయిన తరువాత మసీదుకమిటీకి అప్పగించారు. నీటి సౌకర్యం లేకపోవడంతో ముస్లిం వివాహలు జరిగేందుకు ముందుకు రాలేదు. తరువాత దీనిని పట్టించుకునేవారు లేరు. దీంతో అందులోని సామాగ్రి కూడా చోరీ గురయ్యాయి. ప్రస్తుతం భవనం చుట్టూ ముళ్ళ పొదలు పెరిగాయి. ఈ షాదీమహాల్‌ను ఉపయోగంలోకి తెచ్చేందుకు అధికారులు, ముస్లిం పెద్దలు చొరవ చూపకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులుకాని స్పందించి ఈ మహాల్‌ను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

# నిమ్మనపల్లె ఎస్ఐ తిప్పేస్వామి

నిమ్మనపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త :



నిమ్మనపల్లె నూతన ఎస్ఐగా తిప్పేస్వామి పదవీబాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న లోకేశ్వర్‌రెడ్డి తంబళ్ళపల్లె పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా మొలకలచెరువు ఎస్ఐగా పనిచేస్తున్న తిప్పేస్వామి నిమ్మనపల్లె నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి తనవంతు కృషిచేస్తానన్నారు. శాంతి భద్రతలను కాపాడడానికి ప్రజలు, పోలీసుల మధ్య సత్‌సంబంధాలు ఉండాలన్నారు. మండల పరిధిలో జరుగుతున్న నాటుసారా తయారీ, విక్రయాలు, అసాంఘీక కార్యక్రమాలపై ప్రజలు పోలీసుకు సమాచారం అందించాలని కోరారు. ఇసుక అక్రమ రావాణాపై నిఘా ఉంచుతామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐను టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సీనియర్ పాత్రికేయులు త్యాగమూర్తి శర్మ మృతి

మదనపల్లెక్రైం, ఆగస్టు 18 ప్రభాతవార్త :



మదనపల్లెలో సీనియర్ పాత్రికేయులు పురాణం త్యాగమూర్తిశర్మ మృతి చెందారు. మదనపల్లెలో తొలితరం పాత్రికేయులుగా పేరుపొందిన పురాణం త్యాగమూర్తి శర్మ ఆదివారం మృతి చెందారు. శర్మ పలు ప్రముఖ జాతీయ దినపత్రిక (వార్త)లో పాత్రికేయునిగా పనిచేశారు. అనంతరం వెలకట్టలేని ఆయన కలంనుంచి జాలువారిన నిజాయితీ గల అక్షరాలు ఆయన సొంతం. తన తుదిశ్వాసవరకు పాత్రికేయ విలువలకు ప్రాణం పోశారు. శర్మ మృతికి పట్టణంలోని పాత్రికేయులు, మదనపల్లె ప్రెస్‌క్లబ్ తరపున శ్రద్ధాంజలి ఘటిస్తోంది.

# నేడు మండల సమావేశం

సుండుపల్లె, ఆగస్టు 18, ప్రభాతవార్త:

ఈనెల 19వ తేదీ సుండుపల్లె మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ రాజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 21న భారత్ బంద్ విజయవంతం చేయండి

– రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామాజి ఇమ్మానియేల్

జమ్మలమడుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ ఈనెల 21న జరిగే భారత్ బంద్‌కు అన్ని కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కలిసి భారత బంద్ విజయవంతం చేయాలని రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు రామాజి ఇమ్మానియేల్ తెలిపారు. ఈ సందర్భంగా రామాజి ఇమ్మానియేల్ మాట్లాడుతూ భారత ఉన్నత న్యాయస్థానం 25వ సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ అంశంపై భారత రాజ్యాంగంలో లేదని స్పష్టం చేసింది. కానీ ఈ మతతత్వ బీజేపీ 3వ సారి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ఇష్టానుసారంగా సుప్రీం కోర్టు ఉన్నత న్యాస్థానం ప్రధానమూర్తిని అడ్డం పెట్టుకొని ఒక సంచలన తీర్పును వెల్లడించారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాజ్యాంగం ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మన హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలోఉన్న కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉంటే మా దళిత ప్రజలు కూడా మీకు సహకరిస్తారని లేదంటే ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా పలికే ఏ రాజకీయ పార్టీనైనా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

# ఉచిత వైద్యశిబిరం


జమ్మలమడుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త:



జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కడప పార్లమెంటు ఎన్‌డీఏ కూటమి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం దేవగుడి శంకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో 117 ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి అరుణ రాణి, కొండాపురం మండలం ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల శివ నారాయణరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదిపిరాళ్ల గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను సన్మానించిన కడప ఎంఈఎఫ్ జిల్లా నాయకులు

జమ్మలమడుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త:



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు నేపథ్యంలో ఢిల్లీ కోటపై ఎస్సీ వర్గీకరణ జయకేతనాన్ని ఎగురవేసి ఇటీవలనే హైదరాబాదుకు వచ్చిన మందకృష్ణ మాదిగను ఆదివారం హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను కడప జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య తరుపున ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఏపీ జెన్‌కో ఆర్టీపీపీ ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సాల్మన్, కడప జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు పిచ్చికె బాబు మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో ఎన్నో కష్టాలు అవమానాలు జైలు జీవితాలు భరించి ఒక లక్ష్యం కోసం మొక్కవోని అకుంఠిత దీక్షతో బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ సాధించి కోట్లాది మంది అణగారిన వర్గాలకు మరో అభినవ అంబేద్కర్‌గా అవతరించారని మందకృష్ణ మాదిగ స్ఫూర్తి సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# గజ్జల వాండ్లపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిలు స్పందించి మంచినీటి సమస్య పరిష్కరించారు. గ్రామంలోని 2 బోర్లు మరమ్మతులకు గురి కావడంతో గ్రామస్థులు సర్పంచ్‌కు సమాచారం ఇవ్వడంతో స్పందించిన ఆయన 2 మోటారు బోర్లు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించడం జరిగింది. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# సీఐ మోహన్‌ను కలిసిన టీడీపీ మైనార్టీ నాయకులు

ఖాజీపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:



ఖాజీపేట మండల సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.మోహన్‌ను పుల్లూరు పంచాయతీ సర్వర్ధంపేట టిడిపి మైనార్టీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జండాల మహబూబ్ బాష, ఎంఎస్ సమీ, జండాల షరీఫ్, కె.హబీబ్, పి.సుల్తాన్, రహిమాన్, సాదక్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్య కార్డియాక్ సెంటర్లో 40వ ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:



ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు 40వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 48మంది రోగులను ఉచితంగా పరీక్షించి వీరిలో 22మందికి ఉచితంగా ఇసిజి, 11మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 35మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

# శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



ఖాజీపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త:

శ్రీ వెంకటలక్ష్మి ఛారిట బుల్ ట్రస్ట్ చైర్మెన్ కూనా ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఖాజీపేట మండల కేంద్రమైన జడ్పీహెచ్ హైస్కూల్ నందు మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిం చారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి, కడపలోని డాక్టర్ మాలిని బృందంచే ఖాజీపే ట మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన ప్రజలందరికి కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్‌కు అవసరమైన వారికి కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి నందు ఆపరేషన్ చేయించి తిరిగి ఖాజీపేట గ్రామంలో వదిలిపెడతామని డాక్టర్ చెప్పడం హర్షించదగ్గ విశయం. ఈ మెగా మెడికల్ క్యాంప్ నందు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కూన ఈశ్వర్ రెడ్డి, సభ్యులు పోలు ఓబుళరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలి




కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆదివారం కడప నగరానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ ఎస్ఎండీ ఖాసీం, సాగర్‌లను టూ వీలర్స్ అసోసియేషన్ నగర ఉపాధ్యక్షుడు లయన్ జేకే ఖాదర్‌బాషా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఆ తరువాత వైఎస్ సీఎంగా ఉన్న సమయంలో కడప సమాచార శాఖ డీపీఆర్ఓ ఫొటోగ్రాఫర్‌గా ఖాసీం, సాగర్‌లు సేవలందించారని ఆయన గుర్తు చేశారు. 1994 నుంచి 2009 వరకు కడప జిల్లాలో నగరంలో ప్రభుత్వ అధికారులు మంత్రులు తాలూకా కార్యక్రమ ఫొటోలను తీసి దినపత్రికలకు పంపి మంచి హృదయుడు సాగరని కొనియాడారు. ఫొటోగ్రాఫర్లను అధికంగా ఆదుకునే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, సంఘ సేవకులు బాషా పాల్గొన్నారు.

# చిరంజీవి అభిమానుల మెగా రక్తదాన శిబిరం



ప్రొద్దుటూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:

పద్మవిభూషన్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మది న వారోత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా అభిమానులచే మెగా రక్తదా న శిబిరం నిర్వహించారు. ఉదయం 10గంటల నుండి 1గంట వరకు జరిగిన ఈ శిబిరంలో పెద్దఎత్తున రక్తదా నం చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు వారోత్స వాలు సంధర్భంగా మెగా అభిమానులు రక్తదానం చేయడం ఆనందకరమన్నారు. మెగా అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు రామారావు, షరీఫ్ టైర్స్, చంద్రధర్, హిమామ్, బాబురావు, మధు, సుబ్బారెడ్డి, కొత్తపల్లి శంకర్, రాజు, రాము, జహీర్, గౌస్, జనసేన హేమంత్, షేక్ నాయక్, చెన్న రవి, పల్లా రఘు, చిన్న పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

పులివెందుల, ఆగస్టు 18, ప్రభాతవార్త ః



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నగరిగుట్టలో ఉన్న ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెనూ సరిగ్గా లేదని, విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో విద్యార్థుల వసతి ఏర్పాట్లపై కానీ, నాణ్యమైన భోజనం ఏర్పాట్లపై కానీ అలసత్వం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వసతిగృహాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలు ఏర్పాటు చేశారన్నారు. అధికారులు ఆ దిశగా పనిచేయాలని తెలిపారు. విధులకు హాజరు కాని వార్డన్‌పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మైసూరారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ డా.మౌనికను అత్యాచారం చేసిన దోషుల్ని ఉరి తీయాలి

– అన్నమయ్య జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ డిమాండ్

**రాయచోటి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



కలకత్తాలో ఈనెల 9న మహిళా జూనియర్ డా.మౌనికపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా ఉరి తీయాలని నిరసిస్తూ రాయచోటి అన్నమయ్య జిల్లా ఆర్ఎంపీ పీఎంపీ యూనియన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం రాత్రి బస్టాండు నుంచి బంగ్లా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మహిళా డాక్టరును అత్యాచారం చేసిన దోషులను ఉరి తీయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కేవీఎస్ నాయుడు, జాయింట్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీర శంకర్‌లు మాట్లాడుతూ ఏరోజయితే మహిళలపై అత్యాచారాలు, దాడులు జరగకుండా ఆగుతాయో అప్పుడే భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం వచ్చినట్లన్నారు. ఊపిరి పోసే వారిని ఊపిరి తీస్తున్నారని వైద్యుల ప్రాణాలకే దిక్కు లేకపోతే పరిస్థితి ఏమిటని ఆర్ఎంపీ వైద్య నిరసన ప్రదర్శనలో ఆవేదన వ్యక్తం చేశారు. పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వైద్యురాలి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టుమార్టం నివేదిక ఒకరి వల్ల జరిగిన విషయం కాదని తెలియజేస్తున్నప్పటికీ కలకత్తా పోలీసులు ఒక్కరినే ఎలా అరెస్టు చేస్తారని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహల్ రవీంద్ర, ట్రెజరర్ అబ్బవరం దొరబాబు, చిన్నమండెం ఆర్ఎంపీ ప్రెసిడెంట్ రామరాజు, సంబేపల్లి ప్రెసిడెంట్ నాయుడు, అబ్బవరం రెడ్డయ్య, చాంద్‌బాషా, ఉమాశంకర్, గణేష్‌కుమార్, రంజిత్ రాయల్, బీవీ రమణ, మోట కట్ల మోహన్, సూర్యప్రకాష్, బాలుడు, రవి, చుట్టుపక్కల మండలాల ఆర్ఎంపీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

# రక్తదాన స్ఫూర్తి ప్రదాత మెగాస్టార్ చిరంజీవి

– కడప జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



పద్మవిభూషణ్ డా.మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వారోత్సవాల సందర్భంగా ఆదివారం కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో కడప నగరంలోని స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కడప జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య మరియు తెలుగు జర్నలిస్టు ఫోరం జిల్లా కన్వీనర్ ఉప్పు శ్రీకాంత్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రక్త కొరత తీవ్రంగా ఉన్న సమయంలో మంచి ఆలోచనతో అభిమానులను సేవా మార్గం వైపు నడిపించేలా చిరంజీవి చేసిన మంచి ఆలోచనే చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్త కొరతను అధిగమించి అనేక మందికి ప్రాణవాయువు అందించిన ఘనత ఒక్క చిరంజీవికి సొంతమని ఆయన సేవలను కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి అనేక మందికి స్ఫూర్తిగా నిలవాలని చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు పంద్రా రంజిత్‌కుమార్, వారి బృందాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బన్నగారి రాజగోపాల్, గురుశేఖర్, గజ్జల సాయి, రామ్, సిద్దు, లక్కీరామ్, తిరుమలశెట్టి సిద్ధార్థ, అతికారి నాగేంద్ర, బాలు నాయక్, పసల హరి, సుధాకర్, విగ్నేష్, సుధీర్ నాయక్, మనోహర్, తరుణ్, ఓబులేసు, రక్తదాతలు మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్‌లపై దాడులు జరగకుండా రక్షణ చట్టాలను తీసుకురావాలి

– తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్‌బాబు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 18, ప్రభాతవార్త:**



కలకత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని 2వ రోజు కడప రిమ్స్‌లో జరుగుతున్న జూడాల నిరసనకు మద్దతుగా శనివారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లపై దాడులు జరగకుండా రక్షణ చట్టాలను తీసుకురావాలని ఆయన కోరారు. నేరాలకు పాల్పడే వారికి వెన్నులో వణుకు పుట్టేలా శిక్షించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, కడప నగర మైనార్టీ మాజీ అధ్యక్షులు ఇమ్రాన్, ఐటీడీపీ మరియు డా.వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

**రామసముద్రం, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం చేయించారు. గ్రామ పెద్ద చంద్రారెడ్డి ఈ పూజలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఆలయంలో సాయంత్రం ఆలయం ముందు రామకీర్తనలు, భజనలు, కోలాటాలు గ్రామస్థులు నిర్వహించారు. ఈ పూజల్లో చంద్రారెడ్డికళావతమ్మ, రైస్‌మిల్ వెంకటరమణారెడ్డి, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి అన్నీ తామై అంత్యక్రియలు

– మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



**జమ్మలమడుగు, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

స్థానిక జమ్మలమడుగు కర్మలవారిపల్లెలో నివాసం ఉండే పల్లా వెంకట సుబ్బమ్మ అనే వృద్ధురాలు మరణించింది. బంధువులు రాక పోవడంతో అంత్యక్రియలు చేయడానికి స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్‌రావును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి ఆదివారం ఉదయం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండర్ లక్ష్మణ్‌రావును, సీఈవో మల్లికార్జున, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్, బి.అశోక్, చంద్రశేఖర్, వల్లీలకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయాలనుకునే దాతలు ఉంటే 8297253484, 9182244150 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి

–అదనపు కట్నం కోసం అత్తమామల వేధింపులు

–మానసికంగా వేధిస్తున్న ఆడపడుచు

**పీలేరు, ఆగస్టు 18 ప్రభాతవార్తః**



ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆ యువతీ కొత్త సంసారం ప్రారంభించింది. ఇటు తల్లిదండ్రులను, అటు అత్తమామలను ఒప్పించి ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన యువకుడిని పెళ్లి చేసుకుంది. కోటి ఆశలతో అత్తగారింటికి వెళ్లిన యువతి సంసారం సజావుగా సాగింది. పెళ్లి చేసుకున్న భర్త కుటుంబ పోషణ నిమిత్తం కువైట్ దేశానికి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఆవివాహితకు కష్టాలు ప్రారంభమైయ్యాయి. తను అనుభవిస్తున్న కష్టాలను తల్లిదండ్రులకు తెలియజేస్తే వారు బాదపడతారని అనుమానించి తలనో తానే భరిస్తూ కాలం వెల్లదీస్తూ వచ్చింది , కానీ వేధింపులు తారాస్థాయికి చేరడంతో శనివారం సాయంత్రం వివాహిత అనుమానాస్పద స్థితిలో ఇంటిలో శవమై తేలింది. పోలీసులు కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు..పట్టణంలోని మల్లెల వీధికి చెందిన మల్లెల రెడ్డిబాష కుమార్తె ఆర్షియ(220కు వాల్మీకిపురంకు చెందిన వాసంతి తో ఫేస్‌బుక్ ద్వారా పరిచయమై ప్రేమగా మారడంతో ఇరువురు గత ఏడాది పెళ్లిచేసుకున్నారు. పెళ్లిచేసుకుని నెల రోజులు తరువాత తిరగి ఉద్యోగ నిమిత్తం కువైట్‌కు వెళ్లిపోయారు.అయితే భర్త కువైట్‌కు వెళ్లడంతో ఇంటిలో అత్తమామలతో ఆర్షియ ఉండేది. అత్తమామలు కట్నంతో పాటు బంగార తీసుకురావాలని నిత్యం ఆర్షియాను వేధిస్తుండేవారు. దీతో తనను అత్తమామలు వేధిస్తున్నారని అలాగే ఆడపడుచు వేధిస్తోందని తన భర్తకు పలుమార్లు తెలియజేసినప్పటికి భర్త స్పందించకపోవడంతో వారు మంచివారని ఆమెకు చెబుతూ వచ్చాడని ఆర్షియా తల్లిదండ్రులు తెలిపారు. కుటుంబంలో గొడవలు గురించి ఆర్షియ తన తల్లిదండ్రులకు పలుమార్లు విషయం తెలియజేసింది. అయితే హఠాత్తుగా శనివారం సాయంత్రం ఆర్షియా ఉరివేసుకుని చనిపోయిందని ఫోన్ రావడంతో ఆమె తల్లిదండ్రులు వాల్మీకిపురంకు వచ్చి చూసే సరికి ఆమె చనిపోయి ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.అత్తమామలే తమ కుమార్తెను చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎస్సై శ్రీహరి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆడపిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మదనపల్లెక్రైం, ఆగస్టు 18 ప్రభాతవార్త :**




ప్రాణాలు పోసే డాక్టర్లకే భద్రత లేకుండా పోతోందని ఆడపిల్లల భద్రత కేవలం ఆలోచనల్లోనే కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని హెల్పింగ్‌మైండ్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ తెలిపారు. మౌమితకు హెల్పింగ్‌మైండ్ బృందం నివాళులర్పిస్తూ కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్, సంస్థసభ్యులు నంద్యాల హరిక్రిష్ణ, షేక్‌షా, హరి, సైదు, సాయి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకాలో సత్తా చాటిన యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు

డాక్టర్ ఏఆర్‌సురేష్‌కు ఘనంగా సన్మానం

**మదనపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త :**



కర్నాటకాల్లో సత్తా చాటిన మదనపల్లె యూత్‌కరాటే క్లబ్ విద్యార్థులు. క్రమశిక్షణ, సహసం, పథకాలు సాధించాలన్న పట్టుదల విద్యార్థుల ప్రతిభ కర్నాటకరాష్ట్రం బెంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి కరాటే కుంగ్‌పు ఓపెన్ పోటీల్లో గెలుపొందారు. ఆదివారం బెంగళూరు పట్టణం, హోసూర్ మెయిన్‌రోడ్డు ఎన్ఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎస్ఎస్‌కె.గోజిరియా కరాటే ఛీఫ్ రిప్రీ క్యోషిఎం.కన్నన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే కుంగ్‌ఫూ ఓపెన్ చాంపియన్‌షిప్ 2024 కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో 14పథకాలు సాధించారు. ప్రతిభను కనపరచిన విద్యార్థులును నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్‌ను ఘనంగా సన్మానించారు. మదనపల్లె యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఏఆర్‌సురేష్‌ను పలువరు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# కృషి విజ్ఞాన కేంద్రానికి ఉత్తమ అవార్డు

శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేసిన ఎం.బాలకృష్ణ

**మైదుకూరు రూరల్,ఆగష్టు 18,ప్రభాతవార్త:**



నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ బనానా వారి 31వ స్థాపిత దినోత్సవాన్ని పురస్కరించుకొని వారు ప్రకటించిన ఉత్తమ కెవికె అవార్డుల విభాగంలో బనానా పరిశోధనలు మరియు రైతులకు చేసిన ఉత్తమ సహకార మరియు శిక్షణ,అవగాహన సదస్సులకు గాను కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంటకు ఐసీఆర్,ఆటరీ జోన్-10,హైదరాబాద్ కింద వున్నా కెవికెల మీద ఈ ఉత్తమ కెవికె అవార్డు వచ్చిందని కెవికె సీనియర్ సైంటిస్ట్, అధిపతి డాక్టర్ ఎం.బాలకృష్ణ తెలిపారు.ఈ అవార్డు కెవికెకి అత్యంత ప్రతిష్టతాత్మకమైందని ఇది రావడం ఇదే తొలిసారి అని వారు తెలిపారు.ఈ నెల 21వ తేదీన తిరుచ్చి.ఎన్ ఆర్ సి బి,తమిళనాడులో జరగబోయే కార్యక్రమంలో ఈ అవార్డు ను అందుకోనున్నారు.ఈ అవార్డు కృషి కారణమైన ప్రతి ఒక్క శాస్త్రవేత్త కి మరియు రైతు సోదరులకు పేరు పేరున అభినందనలు తెలియజేసారు.

# కారు ఢీ కొని వ్యక్తి మృతి

**దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:**




మండల పరిధిలోని కానగూడూరు గ్రామం వద్ద కడప-కర్నూల్ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ షరీఫ్(45) అనే వ్యక్తి మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కృష్ణంపల్లెకు చెందిన షేక్ షరీఫ్ దువ్వూరుకు పని నిమిత్తం వచ్చి తిరిగి ఆటోలో కానగూడూరుకు వెళ్లి అక్కడ ఆటో దిగి రోడ్డు దాటుతుండగా మైదుకూరు నుండి ఆళ్లగడ్డకు పోవు కారు అతివేగంగా వచ్చి ఢీ కొనడంతో రోడ్డుపై షేక్ షరీఫ్ ఎగిరిపడ్డాడు. వెంటనే స్థానికులు గమనించి సమీపానికి వెళ్లి చూడగా అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. షేక్ షరీఫ్‌కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు బంధువులు తెలిపారు.

# ముగ్గురు జూదరులు అరెస్ట్

**దువ్వూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6200 నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. వీరిని త్వరలో మైదుకూరు కోర్టుకు హాజరు పరుస్తామని పేర్కొన్నారు.

# కాస్త వర్షానికే తెగిపోయిన రోడ్డు

ఇక్కట్లలో ప్రజలు

**పెనగలూరు,ఆగష్టు18,ప్రభాతవవార్త :**



రాజంపేట నుండి చక్రంపేట, వెలగచర్ల, కొండూరు మీదుగా సిరివరం గ్రామానికి వచ్చే బస్ మార్గానాకి ఆటంకం వచ్చింది. వెలగచర్ల గ్రామానికి ప్రవేశించే ముందు నెల క్రితం వచ్చిన వర్షానికి సిమెంట్ రోడ్డు సగం పైగా కూలిపోయింది. మోటారు బైక్ తప్ప అంతకు మించి పెద్ద వాహనాలు ఈ మార్గంలో వెళ్లడం కుదరదు. కొండూరు తిరుణంపల్లె గ్రామాలకు వెళ్లాలంటే దామనచర్ల రోడ్ మీదుగా వెంగమాంబ పురం మీదుగా వెళ్లవలసి వస్తుంది దీంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది. అత్యవసంగా రాజంపేట కు వెళ్లాలంటే అంబులెన్స్ కు చాలా కష్టతరంగా ఉంది. కావునా పై అధికారులు స్పంధించి తెగిపోయిన రోడ్డును పునర్మిమానం చేయిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు.

# మంచి నాయకుడు, ఆత్మీయుడిని కోల్పోయాం

**చిన్నమండెం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



చిన్నమండెం మండలం దిగువగొట్టివీడు గ్రామ వైఎస్ఆర్‌సిపి నాయకుడు, సర్పంచ్ రాజమ్మ భర్త పుల్లగూర వెంకటరమణ గుండెపోటుతో శనివారం అర్థరాత్రి మృతి చెందారు. ఆయన మృతి పట్ల వైఎస్ఆర్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మంచి ఆత్మీయుడిని కోల్పోయామంటూ ఆవేధన వ్యక్తం చేశారు. మంచితనానికి మారుపేరుగా, మృద స్వభావిగాను, వైఎస్ఆర్ సిపి పార్టీ సైనికుడిగా, బిసి నాయకుడిగా ఉంటూ సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సోత్రియం భూముల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లడం అనేక గ్రామ సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. అలాంటి నాయకుడి హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. వెంకటరమణ కుటుంబ సభ్యులకు శ్రీకాంత్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుల్లగూర వెంకటరమణ మృతి పట్ల జడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి సంతాపం తెలిపారు.

# 23న పవన్ కళ్యాణ్ రాక

**రైల్వేకోడూరు,ఆగష్టు 18,ప్రభాతవార్త:**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మైసూరవారి పల్లె గ్రామానికి వస్తున్నట్లు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా 21న ఈ కార్యక్రమం ఉండేదని అనంతరం 23కి వాయిదా వేసినట్లు వారు తెలిపారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి,జనసేన నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.

# బంగ్లాదేశ్‌లోని హిందువుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

**బద్వేలు అర్బన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**



బంగ్లాదేశ్‌లోని హిందువుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆదివారం బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డు సరస్వతి శిశుమందిర్ నుంచి ఆర్ఎస్ఎస్, బీజేపీ, ఏబీవీపీ, వీహెచ్‌పీ, శ్రీరామసేవకులు, హిందూ ధర్మరక్ష వేదిక సమూహ కార్యకర్తల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ రామకోటిరాజు, ఖండ కార్యవహ సంజీవరెడ్డిలు మాట్లాడుతూ బంగ్లాదేశ్ హిందువుల ప్రాణాలను, స్త్రీ మూర్తులను, అమాయక చిన్న పిల్లను, వృద్ధులను, హిందువుల ఆస్తులను కాపాడాలని కోరారు. ఈ ర్యాలీ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడమీదుగా శిశుమందిరం నుంచి నెల్లూరు రోడ్డు హెచ్‌పీ పెట్రోలు బంక్ వరకు సిద్దవటం రోడ్డు ఆర్టీసీ బస్టాండు వరకు , మైదుకూరు రోడ్డులోని టీటీడీ కళ్యాణమండపం వరకు ర్యాలీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పల్లెంశెట్టి శ్రీనివాసులు, సురేష్‌కుమార్ యాదవ్, బద్వేలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుప్పం వెంకటసుబ్బారావు, బలిజసేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డి.వి) , పెద్ది సుధాకర్, బాసికాల శ్రీనివాసులు, ముఖం శ్రీనివాసులు, పందుగాయల శ్రీనివాసులు, బద్వేలు కమిటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, కేఆర్ గ్రూప్ అడ్మిన్ గుర్రాల హరిక్రిష్ణ, వీహెచ్‌పీ నాయకులు వెంకట శివనారాయణ, నాగేంద్ర, శివకుమార్‌రాజు, నరసింహ యాదవ్, కటారు రామయ్య, టీచర్ల రఘువర్ధన్‌రాజు, ఉమామహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# శీలం గంగన్నకు ఆత్మీయ పురస్కారం ప్రధానం



**బద్వేలు అర్బన్, ఆగస్టు 18 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ఉత్తమ ఉపా ద్యాయ అవార్డు గ్రహీత రిటైర్డ్ మండల విద్యాశాఖా దికారి శీలం గంగన్నను సీనియర్ సిటిజన్స్‌డే సంద ర్భంగా ఆత్మీయ పురస్కా రంతో ఘనంగా సత్కరించా రు. బద్వేలు సీఎస్ఐ చర్చి ఆవరణలో ఆదివారం సం ఘ పెద్దలు , శాలువ, జ్ఞాపి కతో సన్మానించారు. మూ డు దశాబ్దాలకు పైగా విద్యా రంగానికి సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసిన ట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ అవార్డు రావడంపై ప్రముఖ సాహితీవేత్త గానుగపెంట హనుమంతరావు ఇతరులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు మండల సమావేశం

**కలికిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలోని గ్రామ పంచాయతీ స్పంచులు, గ్రామ పంచాయతీ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నుంచి బుధవారం వరకు జీపీడీపీ గ్రామ పంచాయతీ ప్రణాళిక, ద్రవ, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు వీధి దీపాలు నిర్వహణపై శిక్షణా కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగయ్య తెలిపారు.

